# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 15, మే 2024 8 పేజీలు


## నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో
# 74.02 శాతం పోలింగ్ నమోదు

- పోలింగ్ ప్రశాంతం, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



8లో...

## ఈవీఎంలలో
# అభ్యర్థుల భవితవ్యం



- గెలుపోటములపై లెక్కలేస్తున్న నేతలు
- ఏజెంట్ల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్న అధిష్టానాలు
- గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం పోలింగ్
- స్ట్రాంగ్ రూములకు తరలించిన ఈవీఎంలు
- స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత
- ఫలితాల కోసం మరో 20 రోజులు వేచి చూడాల్సిందే
- అభ్యర్థుల గెలుపు ఓటములపై కొనసాగుతున్న పందాలు



ప్రభాతవార్త, సూర్యాపేట: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. భువనగిరి లోక్‌సభ స్థానం పరిధిలో 76.47 శాతం పోలింగ్ నమోదయింది. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలో 74.02 శాతం పోలింగ్ నమోదయింది. అధికారులు ఈ మేరకు పోలింగ్ శాతాన్ని తెలిపారు. ఆదివారం రాత్రి ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు తరలించి మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. జూన్ 4న కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా స్ట్రాంగ్ రూముల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఫలితాల కోసం ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు, పార్టీల శ్రేణులు వేచి చూడక తప్పదు. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. అభ్యర్థుల గెలుపు ఓటములపై ఆయా పార్టీల అభ్యర్థులు, అధిష్టానాలు లెక్కలు వేస్తున్నాయి. ఏజెంట్ల నుండి ఫీడ్బ్యాక్ తెప్పించుకుంటున్నారు. అందుకు అనుగుణంగా ఎన్ని స్థానాల్లో గెలుపొందుతాము లెక్కలు తేలుస్తున్నారు.

2లో...

## రాష్ట్రంలోనే అత్యధిక పోలింగ్
# భువనగిరిలోనే

- రికార్డు స్థాయిలో 76.78 శాతం పోలింగ్
- కూడికలు, తీసివేతల్లో అభ్యర్థులు
- స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన ఈవీఎంలు
- గెలుపుపై ఎవరి ధీమాలో వాళ్ళే
- పార్టీ శ్రేణుల అంతర్గత సమీక్షలు
- తాయిలాలు ప్రభావం చూపనున్నాయా ?




భువనగిరి, ప్రభాతవార్త : సోమవారం రాత్రి వరకు కొనసాగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా భువనగిరిలో 76.78 శాతం రికార్డు స్థాయిలో నమోదైంది. కాగా పోలింగ్‌కు ముందకు రోజు రాత్రి ప్రధాన పార్టీల నుంచి పోటీ చేసే ఒక అభ్యర్థి పోటీ పడి తాయిలాలను ఎరవేయడంతో ఓటర్లను ఏ మేరకు ప్రభావం చూపుతుందో పోలింగ్ రోజు స్పష్టం కానుంది. ఇదిలా ఉండగా ప్రధాన పార్టీల నుంచి పోటీ చేస్తున్న మరో అభ్యర్థి సైతం సదరు అభ్యర్థికు ధీటుగా తాయిలాలను ఎర వేస్తున్నారని జోరుగా ప్రచారం జరిగిన ఎటువంటి తాయిలాలను ఎరవేయకపోవడంతో అభ్యర్థికి గెలుపు కోసం పనిచేసే నేతలు, కార్యకర్తలు కొంత నిరుత్సాహానికి లోను కావడమే కాకుండా ఓటర్లను ఆశించిన స్థాయిలో ఓటు అడగలేకపోయామని ఆ పార్టీ నేతలే బాహాటంగా చర్చించుకుంటుండడం గమనార్హం.

2వ పేజీలో...

## బోర్డు తిప్పేసిన
# రియల్ ఎస్టేట్లు



- లబోదిబోమంటున్న లబ్ధిదారులు
- ఆనవాళ్ళు కోల్పోతున్న చిన్ననీటి వనరులు
- అడ్డగోలుగా రహదారులు ధ్వంసం
- పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయిస్తున్న బాధితులు
- హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్న క్షేత్రస్థాయి అధికారులు

గుండాల, ప్రభాతవార్త : అనధికారిక వెంచర్ల ఏర్పాట్లతో అమాయక ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఫామ్ ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లు నిర్వహించడమే కాకుండా ప్రభుత్వం నిబంధనలను తుంగలో తుక్కుతూ అమాయక ప్రజలను నట్టేటా ముంచే ధోరణిని అవలంభించడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి కొడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... గత దశాబ్ధాల క్రితం కొంతమంది వ్యవసాయ భూములుగా సబ్ రిజిష్టర్ కార్యాలయాల్లో భూములను కొనుగోలు చేసిన భూములను తన అవసరాల నిమిత్తం రియల్టర్‌లకు అమ్ముకున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మరిపడిగ గ్రామంలో కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు వ్యవసాయ భూములను కొనుగోలు చేసి అనధికారిక వెంచర్లు నిర్వహిస్తూ రోడ్లు, సుగంధం చెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్భాట ప్రచారం సృష్టిస్తూ నిబంధనలను పూర్తిగా విస్మరిస్తూ కుంట చొప్పున వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు తెలుస్తుంది.

2వ పేజీలో...

# ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో 14 స్థానాల్లో గెలుచుకుంటామని కాంగ్రెస్ అధిష్టానం, 12 స్థానాల్లో గెలుచుకుంటామని బీజెపి, 12 స్థానాల్లో గెలుస్తామని బీఆర్ఎస్ అధిష్టానాలు ధీమాను వ్యక్తం చేస్తున్నాయి. నల్లగొండ, భువనగిరి రెండు చోట్ల తామే గెలుస్తామని బీజెపి స్పష్టం చేస్తుంది. గట్టి పోటీ ఇచ్చామని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. అయినప్పటికి ఎవరికి వారే తామే గెలుస్తామంటూ జోష్యం చెప్తున్నారు. అభ్యర్థుల భవితవ్యం మాత్రం ఈవీఎంలలో నిక్షిప్తమయింది. రైతుబంధు పథకం కింద పైకాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయటం, రెండు లక్షల రూపాయల రుణమాఫీ తమకు ఎంతో ప్రయోజనాన్ని కలిగించిందని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఆరు గ్యారెంటీల అమలు కూడా తమ అభ్యర్థుల గెలుపుకు దోహదపడుతుందని పేర్కొంటున్నారు. పార్టీల సమీక్ష సమావేశాల్లో కూడా ఈ అంశాలను కాంగ్రెస్ నాయకులు చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం పోలింగ్ జరగటానికి రైతుబంధు, 2 లక్షల రూపాయల రుణమాఫీ, 6 గ్యారంటీల అమలు కారణమని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. వాస్తవంగా పోలింగ్ శాతాన్ని పరిశీలిస్తే గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా నమోదయింది. అంతేకాకుండా అభ్యర్థుల గెలుపు ఓటములపై పందాలు ప్రారంభమయ్యాయి. తమ పార్టీ అభ్యర్థి గెలుస్తాడంటే తమ పార్టీ అభ్యర్థి గెలుస్తాడని పందాలు కాస్తున్నారు. మరో 20 రోజులు గ్రామాల్లో గెలుపు ఓటములపై ప్రధాన కూడళ్లలో చర్చ కొనసాగక తప్పదు. లెక్కలు వేస్తూ పందాలు కాస్తూ పెన్షన్ వాతావరణాన్ని నెలకొల్పే పరిస్థితులు కనిపిస్తున్నాయి. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో 74.02 శాతం పోలింగ్ నమోదయింది. దేవరకొండ నియోజకవర్గంలో 70.60 శాతం, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 74.50 శాతం, మిర్యాలగూడ నియోజకవర్గంలో 73.34 శాతం, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 76.34 శాతం, కోదాడ నియోజకవర్గంలో 75.21 శాతం, సూర్యాపేట నియోజకవర్గంలో 73.07, నల్లగొండ నియోజకవర్గంలో 75.20 శాతం పోలింగ్ నమోదయింది. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఏడు నియోజకవర్గాలలో 76.47 శాతం పోలింగ్ నమోదయింది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలలో 66.81 శాతం, మునుగోడు నియోజకవర్గ 83.51 శాతం, భువనగిరి నియోజకవర్గంలో 81.74 శాతం, నకిరేకల్ నియోజవర్గంలో 77.08 శాతం, తుంగతుర్తి నియోజకవర్గంలో 73.7 శాతం, ఆలేరు నియోజకవర్గంలో 82.52 శాతం, జనగాం నియోజకవర్గంలో 74.19 శాతం, పోలింగ్ నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. ఎక్కువగా మహిళలు, యువతీ, యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు ఓటింగ్ వాతాన్ని పెంచేందుకు చేసిన కృషి సఫలీకృతమైంది. 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటు హక్కును కల్పించేందుకు గ్రామాల్లో బిఎల్వోలు, అధికారులు ఇంటింటికి వెళ్లి చైతన్యపరిచి ఓటర్లుగా నమోదు చేయించారు. ఓటు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని విస్తృతంగా ప్రచారం చేపట్టారు. వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకోవడంలో వెనకడుగు వేయలేదు. ఏది ఏమైనప్పటికి పోలింగ్ ప్రవాంతంగా జరగడంతో అధికారులు, ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకులు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నల్లగొండ లోక్‌సభ పరిధిలో 17,25,465 మంది ఓటర్లు ఉండగా 12,77,137 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. పురుషులు 6,33,597 మంది, మహిళలు 6,43,450 మంది, ఇతరులు 90 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తంగా 74.02 శాతం పోలింగ్ నమోదయింది.

# బోర్డులు తిపేసిన రియలేస్టేట్‌లు





















మొదటి పేజీ తరువాయి

మరిపడగ గ్రామంలో 1987లో అక్కడి స్థానికులు సర్వే నెంబర్ 123లో భూములు కొనుగోలు చేస్తున్న సందర్భంలో తూర్పు దిక్కున కుంటలు ఉన్నట్లు హద్దులుగా పెట్టుకుని పట్టాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కాగా రియలేస్టేట్ వ్యాపారులు సదరు హద్దుల్లో పేర్కొన్నా ఆనవాళ్ళు లేకుండా అధికారులను నమ్మిస్తూ తూర్పు, పడమర 30 ఫీట్ల చొప్పున రోడ్లు ఉన్నాయని, లబ్ధిదారులకు పాచికలు ఎరవేస్తూ రియలేస్టేట్ వ్యాపారులు లబ్ధిదారులకు కుచ్చుటోపి పెడుతున్నారు. దీనికి తోడు ఫాం ల్యాండ్ ముసుగులో అనధికారిక వెంచర్లను నిర్వహిస్తున్న ఒక రియలేస్టేట్ వ్యాపారి తనకు 74 బిట్లలో సుమారు 20 ఎకరాల భూమి ఖరీదు చేసినప్పటికి సదరు భూములను సాదా బైనామాలోనే పట్టాలు మార్పిడి జరిగినట్లు రెవెన్యూ రికార్డులు వెల్లడిస్తుండడం గమనార్హం. సదరు రియలేస్టేట్ నిర్వహిస్తున్న అనధికారిక వెంచర్లలో తన పేరిట కలిగిన 74 బిట్లలలో కేవలం 8 నెంబర్లు మాత్రమే పట్టా భూములుగా మిగిలిన 74 బిట్లు సాదాబైనామాలోనే ఖరీదు చేస్తున్నట్లు రికార్డులు వెల్లడిస్తున్నప్పటికి సంబంధిత అధికారులను మచ్చిక చేసుకుని వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చుకుంటూ తమ వ్యాపారాలను మూడు పువ్వులు, ఆరు కాయలుగా నిర్వహిస్తున్నారు. కాగా ... వెంచర్లు నిర్వహించే రియలేస్టేట్ వ్యాపారులు తరుచూ రియలేస్టేట్ నిర్వహణ బోర్డులు తిప్పేయడమే కాకుండా గతంలో ఖరీదు చేసిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో పేర్కొన్న హద్దులను ఆనవాళ్ళు లేకుండా చెరిపి వేయడంతో పాటు గతంలో చూయించిన రహదారులను ధ్వంసం చేస్తున్నారు. ఇటీవల సదరు వెంచర్లలో భూములను కొనుగోలు చేసిన లబ్ధిదారులు తమకు పట్టాల మార్పిడి సందర్భంగా చూపించిన హద్దులను ధ్వంసం చేయడమే ఫ్లాట్ల ఆనవాళ్ళు లేకుండా చేస్తున్నారని కొంతమంది ఇటీవల జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా అనధికారిక వెంచర్ల పేరుతో రియలేస్టేట్ వ్యాపారాలు నిర్వహిస్తున్న సదరు వెంచర్‌లలో భూముల క్రమవిక్రయాలు జరపకుండా నిషేధ ఆజ్ఞల బోర్డులు ఏర్పాటు చేయాలని సాక్షాత్తు జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్థానిక పంచాయతీ అధికారులు ఫాం ల్యాండ్ ముసుగులో కొనసాగుతున్న వెంచర్లలలో క్రయ విక్రయాలు జరపవద్దంటూ నిషేధ ఆజ్ఞ బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు ఇట్టి భూముల్లో వెంచర్లను నిర్వహించడానికి ఎటువంటి అనుమతులు లేవంటూ సదరు గ్రామపంచాయతీ పరిధిలో ఏకంగా నోటీసులను అతికించారు. అయినా అవేమి తమకు పట్టవన్న చందంగా కొంతమంది రియలేస్టేట్ వ్యాపారులు గతంలో నిర్వహించిన రియలేస్టేట్ బోర్డులను తిప్పి వేయడమే కాకుండా ఉన్నతాధికారుల ఆదేశాలను తుంగలో తొక్కుతూ ఒక వైపు ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొట్టడం, మరోవైపు వెంచర్లను నిర్వహించే గ్రామపంచాయతీలను చెందాల్సిన 10 శాతం భూములు సైతం చెందకుండా దొడ్డి దారిన వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మారుస్తూ రియలేస్టేట్ వ్యాపారులను దర్జాగా నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మండలంలోని మరిపెడగ, అనంతారం, వెల్మజాల గ్రామాల్లో అనధికారిక వెంచర్ల పేరిట ఫాం ల్యాండ్స్‌లో రియలేస్టేట్ వ్యాపారాలు నిర్వహిస్తున్న భూములపై సంబంధిత అధికారులు స్పందించి ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# రాష్ట్రంలోనే అత్యధిక పోలింగ్ భువనగిరిలోనే

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా పోలింగ్ ముందు రోజు రాత్రి ఎర వేసిన తాయిలాలే ప్రభావితం చూపితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో నిలిచే అభ్యర్థులు లక్షలు ధార పోయాల్సిన పరిస్థితి తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ఇదిలా ఉండగా ... గెలుపుపై ఎవరి ధిమా వారిదే అన్నట్లు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఉన్నారు. గత 15 రోజులుగా ధారపోసిన శ్రమ, తాయిలాలు తమకు ఏ మేరకు కలుసి వస్తాయోనని పోటీలో ఉన్న కొంతమంది అభ్యర్థులు పోలింగ్ సరళిపై కూడికలు, తీసివేతల్లో నిమగ్నమైనట్లు సమాచారం. పార్టీ శ్రేణుల్లో అంతర్గత సమీక్షలు జరపడం ప్రారంభించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ముగియడంతో అటు పోలీసు యంత్రాంగం, ఇటు పోలీసు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. మండే ఎండలను సైతం లెక్కచేయకుండా భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉండగా ... అందులో 18,08,585 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 13,88,680 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్లమెంట్ పరిధిలో 76.78 శాతం పోలింగ్ శాతం నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ స్థానాల్లో జరిగిన ఎన్నికల్లో భాగంగా భువనగిరికి జరిగిన అసెంబ్లీ స్థానంలో రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. నియోజకవర్గం పరిధిలోని ఇబ్రహీంపట్నంలో 3,39,341 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 2,26,790 మంది ఓటు హక్కును (66.83 శాతం) వినియోగించుకున్నారు. మునుగోడు నియోజకవర్గంలో 2,57,547 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 2,15,611 మంది ఓటు హక్కును (83.71 శాతం) వినియోగించుకున్నారు. భువనగిరి నియోజకవర్గంలో 2,20,596 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 1,82,462మంది (82.71 శాతం) ఓటు హక్కును వినియోగించుకున్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో 2,53,785 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 1,95,693 మంది (77.11 శాతం) వినియోగించుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 2,59,265 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 1,92,005 మంది (74.06 శాతం) వినియోగించుకున్నారు. ఆలేరు నియోజకవర్గంలో 2,35,270 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 1,94,817 మంది ఓటర్లు (82.81) శాతం వినియోగించుకున్నారు. జనగామ నియోజకవర్గంలో 2,42,771 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 1,81,302 మంది ఓటు హక్కును (74.68 శాతం) వినియోగించుకున్నారు.

# కోర్టు భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

***కోదాడ రూరల్,ప్రభాతవార్త:***

కోదాడలో నూతన కోర్టు భవన నిర్మాణ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎంఎల్ఏ పద్మావతిలకు పలువురు న్యాయవాదులు విన్నవించారు. కోదాడలో గతంలో 2 కోర్టులు ఉండగా, మరో రెండు కోర్టుఉ ఏర్పాటు చేశారని, మొత్తం 4 కోర్టులు పని చేస్తున్నాయని న్యాయవాదులు వారికి తెలిపారు. కోదాడలో 5 కోర్టుల భవన నిర్మాణానికి గత ఫిబ్రవరి 22న శంకుస్థాపన జరిగిందని, నిర్మాణ పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదని వారి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత నిర్మాణ పనులపై దృష్టి సారించి, పనులు వేగవంతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్



న్యాయవాదులు చింతకుంట్ల లక్ష్మినారాయణ రెడ్డి, మేకల వెంకట్రావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, న్యాయవాదులు ఈదుల కృష్ణయ్య, చల్లా కొండల్ రెడ్డి, ముల్కా వెంకట్ రెడ్డి, కేవీఎన్ ప్రసాద్, బండి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై అసత్య ప్రచారాలను ఖండించాలి

**-ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బాలికలకు విద్యానందిస్తున్న కళాశాల యాజమాన్యంపై కక్ష సాధింపు సరికాదు**

**-గ్రామీణ ప్రాంత విద్యార్థినీలకు సాంకేతిక విద్యనందిస్తున్న కళాశాలకు అండగా ఉంటాం**

**-గిరిజన విద్యార్థి సంఘ నాయకుడై ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు చదువుతున్న కళాశాలపై ఫిర్యాదులు చేయడం సరికాదు**

**-ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో త్వరలో జేఎస్టీయూ విసిని కలుస్తాం**

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లాలోని ఏకైక మహిళా కళాశాలగా గుర్తింపు పొందిన కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై కొందరు వ్యక్తులు చేస్తున్న అసత్య ప్రచారాలను ఎల్‌హెచ్‌పీఎస్ సంఘం పక్షాన ఖండిస్తున్నట్లు రాజు నాయక్‌లు తెలిపారు. మంగళవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల బాలికలకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న కళాశాల కిట్స్ కళాశాల అన్నారు. యూనివర్సిటీలో విద్యార్థి సంఘ నాయకుడిగా చలామణి అవుతూ గ్రామీణ ప్రాంతా విద్యార్థులు చదివే



కళాశాలకు అనుమతులు రాకుండా ఫిర్యాదులు చేయడం సమంజసం కాదన్నారు. బేటి పడావో బేటి బచావో అనే నినాదానికి అనుగుణంగా కళాశాల బాలికలకు ప్రమాణాలతో కూడిన విద్యానందిస్తుందన్నారు. కళాశాల యాజమాన్యం ఎంతోమంది పేద విద్యార్థినీలకు విద్యతో పాటు ఉచిత వసతి కూడా కల్పిస్తుందన్నారు. కళాశాల నుండి వందలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యాలభ్యసించి ఉన్నత లక్ష్యాలకు చేరుకున్నారని తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు అండగా ఎల్‌హెచ్‌పీఎస్ ఉంటుందన్నారు. త్వరలో ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో జేఎన్టీయూ విసిని కలుస్తామన్నారు. ఈ సమావేశంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు నాగేశ్వరరావు నాయక్, నాయకులు సంజయ్ గాంధీ, నాగరాజు శివాజీ నాయక్, బాలాజీ నాయక్, భోజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నీటిని వాడడంతో నీటి ఎద్దడి

***కోదాడ రూరల్,ప్రభాతవార్త:***

పట్టణంలోని శ్రీనివాస నగర్ ఏరియాలో ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం కోసం బోరును ఏర్పాటు చేసుకుని బోరు నుండి నీటిని సదరు ఇంటి నిర్మాణానికి కాకుండా సుమారు అర కిలోమీటర్ దూరంలో ఉన్న వాటర్ ప్లాంట్‌కు అండర్ గ్రౌండ్ పైపుల ద్వారా తరలిస్తుండడంతో శ్రీనివాస్ నగర్ ఏరియాలో నివాస గృహాల వారు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని ఆ కాలనీవాసులు మంగళవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ.. ఇంటి నిర్మాణం కోసం ఏర్పాటు చేసుకున్న బోరు నుండి అక్రమంగా వాటర్ ప్లాంట్‌కు




పంపించడంతో నివాస గృహాల వారి బోర్లు ఎండిపోయి నీరు రావడం లేదని ఆరోపించారు. తక్షణమే మున్సిపల్ అధికారులు ఈ నీటి అక్రమ పంపిణీ కట్టడి చేసి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# మండలంలో పోలింగ్ సరళి 77.79 శాతం

***మునగాల, ప్రభాతవార్త :***

మండలంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మండల సరళి 77.79 శాతం నమోదైంది. వివరాలలోకి వెళితే .. నేలమర్రిలో 2079 -1563 కాగా 75 %, ఈదులవాగు తండా 395 - 325 కాగా 82% వెంకటాపురం 851-663 కాగా 77.9%, తాడ్వాయి 1884 - 1570 కాగా 83.3%, మాధవరం 1649 - 1260 కాగా 76.4%, జగన్నాథపురం 1108-853 కాగా 76.9%, నరసింహులగూడెం 2420-1972 కాగా 81%, రేపాల 1719-1350 కాగా 78.5%, సీతానగరం 740-496 కాగా 67%, విజయరాగపురం 1382-1032 74.6%, కలకోవా 2068-1554 కాగా 75%, నారాయణగూడెం 1592-1415 కాగా 88.8%, మునగాల 5286-3858 కాగా 72.9%, గణపవరం 1298-1017 కాగా 78.3%, కొక్కిరేణి 843-638 కాగా 75.6%, తిమ్మారెడ్డిగూడెం 1043-873 కాగా 83.7%, బరకత్‌గూడెం 2886-2330 కాగా 80%, కృష్ణానగర్ 798-691 కాగా 86%, ముకుందాపురం 2204-1665 కాగా 75.5%, కోదండరాంపురం 857-623 కాగా 72.6%, ఆకుపాముల 1751-1357 కాగా 77.4%, నరసింహాపురం 1023-804 కాగా 78.5% పోలింగ్ సరళి నమోదైంది. మండల వ్యాప్తంగా 35876 ఓటర్లకు 27909 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 77.79% నమోదైనట్లు అధికారులు తెలిపారు.

# అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో తొలగిన ఇక్కట్లు

**నడిగూడెం, మే14, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో ప్రజల ఇబ్బందులు తొలగాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఎమ్మెల్యే, ఎంపీ కొటాల కింద మంజూరైన నిధులతో అంతర్గత సీసీ రోడ్లను నిర్మించారు.



వర్షాకాలంలో వీదులన్ని బురదమయంగా తయారవ్వడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. ప్రస్తుతం 80 శాతం వరకు మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్లను నిర్మించడంతో ప్రజల ఇబ్బందులు గట్టెక్కాయి. ఇంతకు ముందు వర్షం కురిస్తే గుంతలు పడి వర్షపు నీరు నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బంది కలగడంతో పాటు నీరు నిల్వ ఉండడంతో దోమలు చేరి వ్యాధులు వ్యాపించేవి. సీసీ రోడ్ల నిర్మాణంతో వర్షం కురిసిన నీరు నిల్వ ఉండకపోవడంతో ఎలాంటి వ్యాధులు ప్రబలడం లేదు. నడిగూడెం, సిరిపురం, రామాపురం, వల్లాపురం, బృందావనపురం, కాగితరామచంద్రాపురం, తదితర గ్రామాలలో 80 శాతం మేరకు సీసీ రోడ్లను నిర్మించారు. ఇంకా అవసరం ఉన్న చోట్ల రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు.




# మెజార్టీ స్థానాల్లో బీజేపీ గెలుపు

***నడిగూడెం, మే14, ప్రభాతవార్త :***



రాష్ట్రంలో మెజార్టీ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని మండల బీజేపీ ఇంచార్జ్ బండారు కవితా అమరేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో మంగళవారం ఎన్నికల పోలింగ్‌పై సమీక్షా సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. భువనగిరిలో బీజేపీ అభ్యర్థి గెలుపొందుతారని అన్నారు. నల్గొండలో కూడా బీజేపీ గెలుపుకు అవకాశాలు ఉన్నాయని అన్నారు. కార్యకర్తలు, నాయకులు, ఎంతో ఉత్సాహంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా రెట్టింపు ఉత్సాహంతో పాల్గొని బీజేపీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్, నాయకులు లతీఫ్, శోభారాణి, వీరబాబు, పాపయ్య, నాగరాజు, బాలకృష్ణ, గురవయ్య, శ్రీనివాసరెడ్డి, పరబ్రహ్మాచారి, కళ్యాణ్, లక్ష్మీకాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో కాంగ్రెస్ గెలుపు ఖాయం

***నడిగూడెం, మే14, ప్రభాతవార్త :***



నల్గొండ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలు పొందడం ఖాయమని ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్గొండ పార్లమెంట్ పరిధిలో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని పోలింగ్ సరళి తెలియపరుస్తుందని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ లోక్‌సభ పరిధిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు ఉత్సాహంగా పనిచేశారని అన్నారు. భారీ మెజార్టీ వచ్చేందుకు ఎంతగానో కృషి చేసినందున కృతజ్ఞతలు తెలిపారు. నడిగూడెం మండలంలో కూడా కాంగ్రెస్ అభ్యర్థికి 10వేల మెజార్టీకు పైగా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వర్షం రాకతో చల్లబడిన వాతావరణం

***నడిగూడెం, మే14, ప్రభాతవార్త :***



మండలం కేంద్రమైన నడిగూడెంలో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. కొద్ది రోజులుగా తీవ్ర ఉష్ణోగ్రతలతో జనం బెంబేలెత్తుతున్నారు. ఉక్కపోతకు తోడు ఎండ తీవ్రతల కారణంగా బయటకు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా వర్షం రావడంతో వీధులన్ని జలమయం అయ్యాయి. పలు చోట్ల మురుగు కాలువల్లో నీరునిల్వ ఉండడంతో రహదారులపై మురుగు నీరు ప్రవహించింది. అర్ధగంట సేపు ఆగకుండా వర్షం కురవడంతో వాతావరణం చల్లబడి జనం ఉపశమనం పొందారు.

# నెలలు గడుస్తున్న ధాన్యం కొనుగోలు చేయటం లేదు

- ఆగ్రహానికి గురైన రైతన్నలు
- ముందస్తు వర్షాలు ఉన్నాయని తెలిసినా వడ్లు కొనుగోలులో అధికారుల నిర్లక్ష్యం
- ఏటీబీ తండా గిరిజన రైతన్నలు



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** ఆరుగాలం రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి పండించిన వారి ధాన్యాన్ని కొనుగోలు లేక రైతన్నలు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు వడ్ల బస్తాలతో మంగళవారం ధర్నా చేశారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నా వడ్లు కొనుగోలు చేయడం లేదని రైతన్నలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ముందస్తు వర్షాలు ఉన్నాయని చెప్పేది అధికారులే నని, వర్షాల హెచ్చరికలు ఉన్నా వరి ధాన్యాన్ని ఎందుకు కొనటం లేదని అధికారులను రైతులు ప్రశ్నించారు. వడ్లు కొనుగోలు కాలయాపనపై రైతన్నలు మండిపడ్డారు. ఏసీ ఆఫీసులో కూర్చొని టైంకు జీతాలు తీసుకుంటూనే






అధికారులకు రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయని అన్నారు. రైతులు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటవెంటనే ఎందుకు కొనుగోలు చేస్తలేరని అధికారులను నిలదీశారు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వడ్ల ధాన్యాన్ని పండిస్తే కొనె నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా అధికారులు మారడం లేదని అందరూ రైతన్నల నోట్లో మట్టి కొట్టే వారనని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు రైతుల పట్ల కపట ప్రేమ డ్రామాలను ఆపాలన్నారు. టీవీలు, పేపర్లలో ఉచిత వాగ్దానాలు అచి చిత్తశుద్ధితో ఎటువంటి షరతులు లేకుండా తడిచిన వడ్ల ధాన్యం కొనుగోలు చేయాలని రైతన్నలు డిమాండ్ చేశారు. బోనస్ కూడా చెల్లించాలన్నారు. రైతుల నిరసన ఆందోళనను పోలీసులు సహాయంతో అధికారులు అనిచి వేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ నిరసనలలో రైతులు కేతావత్ సుధాకర్ నాయక్, శ్రీనివాస్, లక్ష్మణ్, ఉమ్లా నాయక్, రవిందర్, దేవేందర్, సాగర్, లాలు, రాములు, శాంతమ్మ, పద్మా, సుగుణ, సుజాత, బుజ్జి, లక్ష్మి, నరేష్, శ్రీనివాస్, శ్రీశైలం, బిక్షపతి, ఏటిబి తండా గిరిజన రైతులు పాల్గొన్నారు.

# పోలింగ్ ముగిసిందిక .. విజేతలెవరో తేలాలిక..



- భారీగా క్రాస్ ఓటింగ్
- పట్టణ ప్రాంతాల్లో బిజెపికి ఓట్లు, గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ఆధిక్యం
- కాంగ్రెస్ పార్టీకే నియోజకవర్గంలో మెజార్టీ
- బిఆర్ఎస్, బిజెపిలో ద్వితీయ స్థానం ఎవరికో..
- ఫలించబోతున్న మంత్రి ఉత్తమ్ కృషి
- విజేతలెవరో తేలేది జూన్ 4న

హుజూర్‌నగర్ **మే 14 ప్రభాతవార్త :** 13న ఎంపి ఎన్నికల పోలింగ్ ముగియడంతో నియోజకవర్గంలో ఏ పార్టీకి మెజార్టీ ఓట్లు వస్తాయో ... ఏ పార్టీ అభ్యర్థి నల్లగొండ ఎంపిగా గెలుస్తాడోనని భారీ స్థాయిలో పలువురు ఎన్నికల ఫలితాల కోసమై ఎదురు చూపులు నియోజకవర్గంలో చర్చలు మొదలయ్యాయి. నియోజకవర్గంలో 7 మండలాల్లో మొత్తం 2,51,444 ఓటర్లు ఉండగా ఇందులో 1,91,843 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా 76.30 శాతం పోలింగ్ నమోదై ఆశించిన స్థాయిలో ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొనడంతో రాజకీయ పార్టీలు గెలుపుపై ఎవరికి వారే ఆశాభావంతో ఉన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి పోటీ మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌ల మధ్య త్రిముఖ పోటీగా మారింది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ తీసుకు రావడం కోసం ఆయన తనకున్న రాజకీయ అనుభవంతో నియోజకవర్గంలోని అందరు నాయకులను సమన్వయం చేయడం కోసం పార్టీ నియోజకవర్గ స్థాయి మీటింగ్ ఏర్పాటు చేసి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. అలాగే బూత్ స్థాయిలో పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు ప్రచారంలో స్థానిక నాయ కులను సిద్ధం చేయడంతోపాటు వారి ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లడంతోపాటు ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకొని నియోజకవర్గంలో ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి ఉమ్మడి జిల్లాలోఉన్న అన్ని నియోజకవర్గాల కన్నా హుజూర్‌నగర్‌లో ఎక్కువ మెజార్టీని తీసుకు రావడం కోసం ఆయన ప్రత్యేకంగా దృష్టి పెట్టి సఫలీకృతుడైనట్లు తెలుస్తుంది. ఎంపి అభ్యర్థిగా పోటీ చేసిన రఘువీర్‌రెడ్డి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుమారుడు కావడంతో జానారెడ్డి సైతం కుమారుడి గెలుపు కోసం ప్రత్యేకంగా ఉమ్మడి జిల్లాతోపాటు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొని గెలుపు కోసం ప్రత్యేకంగా పనిచేయడం కూడా మెజార్టీ పెరగడానికి కారణంగా మారొచ్చని రాజకీయ చర్చలు వినవస్తున్నాయి. అంతేగాకుండా ఈ సారి ఎంపి ఎన్నికల్లో వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం పార్టీలు మద్దతుగా రావడంతో మంచి మెజార్టీ వస్తుందని ఆయన ఆశాభావంతో ఉన్నట్లు ఆ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు తెలుపుతున్నారు. గత ఎన్నికలలో వామపక్ష పార్టీలు బిఆర్ఎస్‌కు మద్దతు తెలపగా ఈసారి ఎన్నికల్లో వామపక్ష పార్టీలు ఇండియా కూటమిలో భాగంగా నల్లగొండ ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేయడం కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో మంచి మెజార్టీ వస్తుందని జిల్లాలో 2 లక్షలకుపైగా మెజార్టీతో రఘువీర్‌రెడ్డి గెలవబోతున్నట్లు ఆ పార్టీ నాయకులు బహిరంగంగా పేర్కొంటున్నారు. ఇక బిజెపి పార్టీ విషయానికొస్తే ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పోటీలో నిలబడటం ఈసారి ఆ పార్టీకి మెజార్టీ ఓట్లు వస్తాయని భావిస్తున్నారు. గత శాసనసభలో ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేసి బలమైన అనుచరులను, కార్యకర్తలను కలిగి ఉన్న సైదిరెడ్డి అకస్మాత్తుగా బిఆర్ఎస్ పార్టీనివీడి బిజెపిలో చేరడం అలాగే ఎం పి అభ్యర్థిగా టికెట్ పొందడంతోపాటు నియోజకవర్గంలో ప్రచారంలో పాల్గొని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటి అంశాలను ప్రచారం చేస్తూ ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నించారు. అయితే బిజెపిలో ఆయన చేరిక తర్వాత నియోజకవర్గంలో ఆయన నాయకత్వంలో పనిచేసిన నాయకులెవరు పెద్దగా ఆయన వెంట రాకపోవడం కొంత ఇబ్బందికర పరిస్థితి ఉన్నా బిజెపి పార్టీకి దేశంలో ఉన్న ప్రజాదరణ, మోడీ చరిష్మా, తన స్థానికత గెలిపిస్తుందని ఆయన భావిస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో చాలా చోట్ల బిఆర్ఎస్ పార్టీ ఓట్లు బిజెపికి క్రాస్ ఓటింగ్ జరిగినట్లు నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. గతంలో బిజెపికి హుజూర్‌నగర్‌లో పెద్ద స్థాయిలో ఓట్లు రాకపోవడం ఉండగా ఈసారి ఆ పార్టీకి మంచి ఓట్లు వస్తాయని బిజెపి నాయకత్వం భావిస్తోంది. ప్రధాన పోటీదారుడైన కాంగ్రెస్ అభ్యర్థికి శానంపూడి సైదిరెడ్డి గట్టి పోటీ ఇవ్వడంతోపాటు మెజార్టీ ఓట్లు సాధించి గెలవకపోయినా రెండవ స్థానం సాధించవచ్చని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. ఇక తెలంగాణ ఉద్యమపార్టీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నిలబడిన కంచర్ల కృష్ణారెడ్డి హుజూర్‌నగర్ ప్రాంతంలో స్థానిక నాయకులచే భారీగా ప్రచారం చేసినా గతంలో ఆ పార్టీనుంచి గెలిచిన సర్పంచ్‌లు, ఎంపిపిలు, ఇతర ప్రజా ప్రతినిధులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్లఆ పార్టీకి గత ఎంపి ఎన్నికల్లో వచ్చిన ఓట్లకన్నా తక్కువ ఓట్లు వచ్చే అవకాశం ఉన్నట్లు పోలింగ్ సరళిని బట్టి తెలుస్తోంది. ఈ పార్టీకి చెందిన కొంతమంది స్థానిక నాయకులు గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన బిజెపి ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి లోపాయికారీగా సహకరించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఈ పార్టీ ప్రచారం కోసం నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఒంటెద్దు నర్సింహారెడ్డిని ఎన్నికల ప్రచారం కోసం నియమించిన ఆశించిన స్థాయిలో ఈ పార్టీకి ఓట్లు రానట్లు తెలుస్తుంది. మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పలుమార్లు హుజూర్‌నగర్ ప్రాంతంలో సమావేశాలు నిర్వహించి పార్టీ నాయకులను చైతన్యపరిచినా అవి ఓట్ల రూపంలో పార్టీకి ఉపయోగపడేవి ఎంత అనేది ప్రశ్నార్థకంగా మారింది. గత ఎన్నికలలో రెండవ స్థానం పొందిన ఆ పార్టీ ఈసారి ఆ స్థానాన్ని కాపాడుకుంటుందా అని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యేగా పని చేసిన వ్యక్తి పార్టీ మారి బిజెపి అభ్యర్థిగా నిలబడటం, స్థానికంగా గెలుపొందిన ప్రజా ప్రతినిధులు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో ఓట్లు రాబట్టుకోలేదని తెలుస్తుంది. మూడు పార్టీలు గెలుపుపై ధీమా ఉన్నా కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా గెలిచేది ఎవరో జూన్ 4 జరిగే కౌంటింగ్ ఫలితాలతో తెలిసిపోతుంది.



# దొంగలు బాబోయ్ దొంగలు



**సెల్ ఫోన్లు, పర్సులు, బైకులు మాయం**

**పట్టించుకోని ఆర్టీసీ అధికారులు**

**సీసీ కెమెరాలు, పోలీసు ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని ప్రయాణికుల డిమాండ్**

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** నిత్యం ముప్పై నుంచి నలభై వేల మంది ప్రయాణికులతో నిండి ఉండే భువనగిరి బస్ స్టేషన్‌లో దొంగల బెడద రోజు రోజుకు పెరిగి పోతుంది. నూతనంగా ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాన సౌకర్యాన్ని కల్పించడంతో మహిళల రద్దీ ఎక్కువ అవడంతో దొంగలు, తమ పనిని సులువుగా చేసుకుంటూ పోతున్నారు. గత మూడు నెలల కాలంలోనే ముప్పైకి పైగా దొంగ తనాలు కేవలం భువనగిరి బస్ స్టేషన్‌లోనే జరిగాయని సమాచారం. చాలా మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయకుండానే వెళుతున్నారు. ప్రధానంగా పోలీస్ స్టేషన్ అందుబాటులో లేకపోవడం, ఫిర్యాదు చేసిన ఎవరూ పట్టించుకుంటారనే నమ్మకం లేకపోవడం, బస్ స్టేషన్‌లో పోలీస్ ఔట్ పోస్ట్ లేకపోవడం వల్ల బాధితులు ఫిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారు. అద్దెల రూపంలో ప్రతి నెల రూ.10లక్షల ఆదాయం ఉన్నా, ఆర్టీసీ అధికారులు కనీసం ఇద్దరు హోం గార్డులను నియమించుకునే స్థితిలో లేరంటే, ప్రయాణికుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం అవుతుంది. జిల్లా కేంద్రంలోని భువనగిరి బస్ స్టేషన్‌లో కేవలం ఒకే ఒక్క సీసీ కెమెరా ఉండడం, అది కూడా పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం గమనార్హం.

# ఎవరి తల ఎప్పుడు పగులునో ...!

## ఆ ఇన్సులేటర్‌కు ఎరుక..!

**మర్రిగూడ,14మే,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ నియమ నిబంధనలను బేఖాతరు చేస్తూ విద్యుత్ శాఖ అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తూ ప్రయాణికుల,వినియోగదారుల పట్ల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారా లేరా అనే మీమాంసంలో మర్రిగూడ మండల కేంద్ర చౌరస్తాలో వేలాడుతున్న ఇన్సులేటర్ ఆహుతులకు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.33/11,11 కెవి సంబందిత కరెంటు స్తంభాల నుండి ఇటీవల గాలివానకు ఊడిపోయిన ఇన్సులేటర్ త్రిశంకు స్వర్గంలా వేలాడుతూ ఎప్పుడు ఎవరి తల పగులునోనన్న మీమాంసంలో ఎదురు చూస్తోంది.అయితే ఆ ప్రమాదం అక్కడ స్థానికులకు,ప్రయాణికులకు లేదా ఇతరులకు అన్న విషయం ఆ ఇన్సులేటర్‌కే తెలియాలి.అయితే మర్రిగూడ చౌరస్తాలో ఇప్పటివరకు భయంకరంగా ,ప్రమాదకరంగా వేలాడుతున్న వైర్లతో అక్కడి వ్యాపారస్తులుగానీ, వినియోగదారులు గానీ, ప్రయాణికులుగాని బిక్కుబిక్కుమంటూ కాలం వెలుబుచ్చుతున్నారు.ఐతే ఇటీవల గాలి వానకు 11



కెవి స్తంభం నుండి విడిపోయిన ఆ ఇన్సులేటర్ మధ్యలో వేలాడుతున్నప్పటికీ మండల కేంద్రంలో పని చేస్తున్న లైన్‌మెన్‌గాని, సిబ్బందిగానీ చూసి చూస్తుండనట్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు.అయితే మొక్కుబడిగా ఉదయం రెండు మూడు గంటలు విధులు నిర్వహిస్తూ రాత్రి వేళ్లల్లో పట్టణాలలో సిబ్బంది నివసిస్తున్నారు.ఇలాంటి ప్రమాదాలకు చోటు చేసుకోకుండా తక్షణం జిల్లా అధికారులు స్పందించాలంటూ మండల ప్రజలు కోరుతున్నారు.

# నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : తీన్మార్ మల్లన్న

నార్కట్‌పల్లి, మే 14 ప్రభాతవార్త



పట్టభద్రులైన నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నల్గొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు.మంగళవారం నకిరేకల్‌లో నిర్వహించనున్న ముఖ్యకార్యకర్తల సమావేశానికి వెళుతున్న ఆయనకు నార్కట్‌పల్లి శివారులోని వివేరా హోటల్ వద్ద మండల ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు.ఆయనను శాలువాలతో సన్మానించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ఆచరించవలసిన కార్యాచరణపై మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డితో కలిసి చర్చించారు.ఆయనకు తమ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని నాయకులు హామీ ఇచ్చారు.నిరుద్యోగుల సమస్యల పరిష్కార దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పూర్తి కృషి చేస్తానని, ఎన్నికల్లో తనకు మద్దతిచ్చేలా నాయకులు కార్యకర్తలు పట్టభద్రులకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, వడ్డె భూపాల్ రెడ్డి,రామకృష్ణ, భరత్, కొండల్ రెడ్డి, యాదయ్య , దార యాదయ్య, రాధారపు భిక్షపతి, ఐతరాజు వెంకన్న, శ్రీపతి గణేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మండలాల వారిగా పోలింగ్ సమోదు ఇలా ఉంది



**హాలియా, ప్రభాతవార్త. మే 14:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మొత్తం 74.50 శాతం పోలింగ్ కాగా నియోజకవర్గంలో మొత్తం 2,36,484 మందికి పురుషులు 87,949 , స్త్రీలు 88,231, ఇతరులు 10మంది ఉన్నారు. బంటు వారి గూడెంలోని 197వ బూత్‌లో అత్యతిక శాతం 87.58శాతం, తక్కువ ఓట్లు పోలైన సాగర్ ఫైలాన్‌లోని 107 బూత్‌లో 33.78 శాతం మాత్రమే నమోదైయింది. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి సీనియర్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు కావడం, అదే విధంగా సాగర్ నియోజకవర్గానికి చెందిన అభ్యర్థి కావడం, ఇంతకు ముందే వారి సోదరుడు కుందూరు జైవీర్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉండడం ప్రజలు అభివృద్ధి సంక్షేమంపై విశ్వాసంతో కాంగ్రెస్ వైపు మొగ్గారు. పట్టణ, గ్రామీణ ప్రాంతంలో బీజేపీకి గతం కంటే మెరుగైన ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది.

| మండలం | మొత్తంఓటర్లు | పోలైనఓట్లు | పోలింగ్‌శాతం |
|---|---|---|---|
| గుర్రంపోడు | 38,2552 | | 75.04 |
| పెద్దవూర | 47,283 | 32.060 | 67.80 |
| అనుముల | 36,245 | 27,198 | 85.45 |
| తిరుమలగిరి(సాగర్) | 34,910 | 25,315 | 72.52 |
| నిడమనూరు | 35,820 | 27,879 | 77.83 |
| మాడుగులపల్లి | 7,710 | 6,661 | 88.39 |
| త్రిపురారం | 36,261 | 27,621 | 76.17 |
| మొత్తం | 2,36,484 | 1,76,190 | 74.50 |

# గేట్‌లో హాలియా విద్యార్థినికి 130వ ర్యాంక్



**హాలియా , ప్రభాతవార్త. మే 14:** హాలియా మున్సిపాలిటీకి చెందిన మిట్టపల్లి భావన ఇటీవల ప్రకటించిన గేట్ ఫలితాల్లో అల్ ఇండియా 130వ ర్యాంకు సాధించి సత్తా చాటి బెంగళూర్‌కుచెందిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్‌లో సీట్ సాధించినది.



భావన చిన్న నాటి నుంచే క్రమశిక్షణ పట్టుదల, సత్ప్రవర్తనతో ప్రాథమిక, ఉన్నత విద్యను హాలియా పట్టణంలోని హాలియా పబ్లిక్ స్కూల్, అకాంక్ష హైస్కూల్‌లో పూర్తి చేసి మంచి పేరు తెచ్చుకున్నది. ? ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని ఒప్రైవేట్ కళాశాలలో విద్యనభ్యసించి డిల్లీ ఐఐటీలో సీట్ సాధించి విద్యను పూర్తి చేసినది. ఎంటెక్ కోర్స్ ప్రవేశ పరీక్షలో అల్ ఇండియా 130వ ర్యాంక్ సాధించి మరొక సారి తన ప్రతిభను కనబరిచినది. గేట్‌లో మంచి ర్యాంక్ సాధించినందుకు తల్లి తండ్రులు అనందం వ్యక్తం చేశారు. పూర్వ పాఠశాలల ఉపాధ్యాయులు భావనను అభినందిస్తూ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అకాంక్షించారు.

# భువనగిరిల23 బూర గెలుపు ఖాయం

**నార్కట్‌పల్లి, మే 14 ప్రభాతవార్త :** భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో బిజెపి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలవడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర మాజీ యువమోర్చా కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంఓల బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.సోమవారం జరిగిన ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో 1.5 లక్షల మెజార్టీతో బూర నర్సయ్య గౌడ్ గెలుస్తారని అన్ని సర్వేలు చెబుతున్నాయని, నియోజకవర్గంలోని ప్రజలు కూడా మోడీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని మండలం నుండి కూడా 5000 ఓట్ల మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల్లో కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఓటేసిన ప్రతి ఓటరుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, జిల్లా నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, వడ్డెగోని రామలింగం, నోముల నాగరాజు, బూత్ అధ్యక్షుడు పుల్ల రాజేందర్ రెడ్డి, అంతటి రాయగిరి, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదవ్వడం హర్షనీయం



**భువనగిరి ప్రభాతవార్త:**
రాష్ట్రంలో జరిగిన లోక్ సభ ఎన్నికలలో ఓటర్లు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కు వినియోగించుకుని 64.93 శాతం ఓటింగ్ నమోదు చేయడం పట్ల సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మర బోయిన కేశవులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్, అన్ని జిల్లాల కలెక్టర్‌లతో, ఎన్నికల అధికారులు సహకారంతో ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేశారని చెప్పారు. శాంతి భద్రతలు పరిరక్షణలో, ఓటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్ర డీజీపీ రావిగుప్త, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిలు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిల కృషి అభినందనీయం అని చెప్పారు. రాష్ట్రంలో అత్యధికంగా భోనగిరి నియోజకవర్గంలో 76.47 శాతం ఓటింగ్ నమోదు అయిందని వివరించారు. ఖమ్మంలో 75.19 శాతం, జహీరాబాద్‌లో 74.54 శాతం, మెదక్ 74.38 శాతం, నల్గొండ 73.78 శాతం, ఆదిలాబాద్ 72.96 శాతం, కరీంనగర్ 72.33 శాతం, మహబూబ్‌నగర్ 71.54 శాతం, నిజామాబాద్ 71.50 శాతం, మహబూబ్‌బాద్‌లో 70.68 శాతం, నాగర్ కర్నూల్ 68.86 శాతం, వరంగల్ 68.29 శాతం, పెద్దపల్లి 67.88 శాతం ఓటింగ్ నమోదు అయిందని తెలిపారు. ఓటింగ్ శాతం తక్కువగా చేవెళ్లలో 55.45 శాతం, మల్కాజిగిరి 50.12 శాతం, సికింద్రాబాద్ 48.11 శాతం, హైదరాబాద్‌లో 46.08 శాతం ఓటింగ్ నమోదు అయిందని వివరించారు. ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ వంటి స్వచ్ఛంధ సంస్థలు ఓటింగ్ శాతం పెంచేందుకు కృషిచేసినట్లు తెలిపారు. తమ సంస్థ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో భోనగిరి నియోజకవర్గంలోని నార్కెట్ పల్లి, చౌటుప్పల్, రామన్నపేట, చండూరు మండలాలలో ఓటరు చైతన్య అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించి ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేసినట్లు తెలిపారు. దీంతో పాటు హైదరాబాద్, నల్గొండ, సూర్యాపేట జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లో ఓటరు చైతన్య సదస్సులు, ర్యాలీలు, చర్చావేదికలు, ప్రతిజ్ఞలు చేయించి ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి తదిరత ప్రాంతాలలో ఓటింగ్ శాతం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న కాలంలో రాష్ట్రంలో జరిగే ఏ ఎన్నికలలో నైనా ఓటర్లు ఓటుకు విలువ ఇచ్చి స్వచ్ఛందంగా ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి రావాలని సూచించారు. ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు ఓటు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. మొత్తం మీద ఎన్నికలలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ వికాస్ రాజ్‌కు, చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, డిజీపీ రవి గుప్త, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అప్ అధికారులకు, ఎస్పీలకు, ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న సిబ్బందికి, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.




## గ్రామీణ కోలాట కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఆలేరు ప్రభాతవార్త:**
గ్రామీణ కోలాట కళాకారులను ప్రభుత్వం ఆదుకొని గుర్తింపు కార్డులు వడ్డీ లేని రుణాలను ఇవ్వాలని తెలంగాణ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రం శారాజ పేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కోలాట కళాకారుల కళ్లెం అండాలు అధ్యక్షతన జరిగిన సమావేశంకు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ కోలాట కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, కళాకారులకు పేద కుటుంబ రూ.5లక్షలు వర్తింపజేయాలని, కళాకారులందరికీ పేదల్లో ఉచిత రైలు పాస్ ఇవ్వమని, కళాకారులు దున్నుకోవడానికి భూమి ఇవ్వాలని, తెలంగాణ ప్రజానాట్య మండలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలేంద్ర లక్ష్మి నరసమ్మ, అనిత రాణి, లక్ష్మి, శిరీష, రేణుక, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీబీఎస్‌సీ ఫలితాలలో జీనియస్ విజయ కేతనం

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**
సోమవారం సిబిఎస్ఈ ప్రకటించిన ఫలితాలలో భువనగిరి పట్టణంలోని జీనియస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మరోసారి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా మంగళవారం అత్యధిక మార్కులు సాధించిన సిహెచ్.చిన్నమై 461(500), జి.అక్షిత 446(500), ఎం.స్వరహాసిని 433(500) విద్యార్థులను పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్, డైరెక్టర్ తోట శ్రీధర్, ప్రిన్సిపల్ బి.స్వర్ణలత, వారికి పష్పగుచ్చాలు అందించి జ్ఞాపికలను బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ.. పరీక్షకు 40 మంది హాజరై నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాసంస్థ జీనియస్ అని అన్నారు. రానున్న రోజుల్లో విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేలా ముందుకెళ్తామన్నారు. ఈ



కార్యక్రమంలో ఏవి జి.రవి, అకాడమిక్ ఇంచార్జ్ జయేష్, రాజేశ్వరి, అరుణ, శ్రీకాంత్ పీఈటీ, ఉపాధ్యాయ బృందం రాధిక, సౌజన్య, కళ్యాణి పాల్గొన్నారు.

## నేడు వలిగొండ మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వలిగొండ ప్రభాతవార్త:**
నేటి నుంచి నాలుగు రోజులపాటు ఉదయం వేళల్లో మండలంలో విద్యుత్ ప్రసారానికి అంతరాయం ఏర్పడనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ మచ్చేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వలిగొండ సబ్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ కరెంట్ ఫిడర్ లైన్‌లో ఉన్న చెట్లను ఉదయం 7 గంటల ఋనుండి 10 గంటల వరకు విద్యుత్ సిబ్బంది తొలగిస్తున్న సందర్భంలో ఏర్పడే విద్యుత్ అంతరాయన్ని రైతులు, ఆయా గ్రామాల ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ మచ్చేందర్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

## గో ఆశ్రమానికి విరాళం అందజేత


**తుర్కపల్లి ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో గల ఆశ్రమానికి తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన మాధవరం కృష్ణ యాదవ్ ట్రాక్టర్ గడ్డిని విరాళంగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొండం బాలరాజు గౌడ్, సురమైన యాదగిరి ముదిరాజ్, కొడాలి ఎల్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగు బీజేపీ గ్రామ శాఖ ఎన్నిక

**మోత్కూర్ ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ మోత్కూర్ మండలంలోని పాలుడుగు గ్రామ నూతన కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులు దిటి సందీప్, ఉపాధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, నారబోయిన కొండల్, ప్రధాన కార్యదర్శిలు నార్సింగ్ మహేష్, రాదరపు మల్లేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పాలడుగు గ్రామ శాఖ అధ్యక్షుడిగా కందికట్ల యమకాంత్ గౌడ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా నూతన కమిటీ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ ఉపాధ్యక్షునిగా బరిగెల శేఖర్, ప్రధాన కార్యదర్శిగా అల్ల ఉన్న శివప్రసాద్, కోశాధికారిగా గునగంటి అలందర్, శ్యామల నరేందర్‌లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ మోర్చా కొంపల్లి గణేష్, 23వ బూత్ అధ్యక్షులు బరిగల పుల్లయ్య, 24వ బూత్ అధ్యక్షులు కందికట్ల అజయ్, కార్యవర్గ సభ్యులుగా ముక్కామల మస్తగిరి, బరిగేల మహేష్, వెండి రజనీకాంత్, పంగ గణేష్, పంగ శ్రీకాంత్ తదితరులను నూతన కమిటీగా నియమించారు.



## బేగంపేటలో సీపీఐ నాయకుడు మృతి

### నివాళులు అర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు దేవి రామచంద్రం ఆనారోగ్యంతో మరణించాడు. మంగళవారం మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడారు. రేండు పర్యాయాలు సిపిఐ పార్టీ గ్రామ కార్యదర్శిగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడుతూ కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లూరి రాజయ్య, మండల కార్యదర్శి చిగుర్ల లింగం, యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కల్లపల్లె మహేందర్, చేడీదీపు రామస్వామి, జేల్ల వెంకటయ్య, బాబుపేట వెంకటయ్య, ఒగ్గు కరుణాకర్, జేల్ల బాలురాజు, మూల రాములు, మూల రామచంద్రం, దేవి సత్తయ్య, గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు. మృతదేహంపై పార్టీ జెండాను కప్పి ఆయన సేవలను కొనియాడారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో బేగంపేట వాగులో ధ్వంసమైన మిషన్ భగీరథ పైప్ లైన్

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం బేగంపేట వాగులో బ్రిడ్జ్ నిర్మాణం పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మంగళవారం మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం అయింది. దీంతో నీరు అడ్డగోలుగా వృధాగా పోయింది. పరిస్థితిని కప్పిపుచ్చేందుకు ధ్వంసం అయిన పైప్ లైన్ వద్ద జెసిబి బకెట్‌ను అడ్డుపెట్టారు. ఈ విషయంపై బేగంపేట గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం డిమాండ్ చేశారు.



# బిఆర్ఎస్ కార్యకర్తల ఇండ్లపై దాడి:పోలీసులకు ఫిర్యాదు



మిర్యాలగూడ, మే 14 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీనగర్‌లో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం అర్ధరాత్రి తమ ఇండ్లపైకి వచ్చి భౌతికదాడి చేసినట్లుబిఆర్ఎస్ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పండుగ క్రాంతి, శ్యామ్, దుర్గాచారిలు మంగళవారం ఒన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఫిర్యాదులో పేర్కొన వివరాల ప్రకారం..కాంగ్రెస్ పార్టీకి చెందిన పాతూరి ప్రసాద్, పాతూరి మురళీ, అకిల్, వెంకటేశ్వర్‌రావు, శరత్, శ్రీనివాస్, సాయి, రవి అనే వ్యక్తులు అకారణంగా తమను దూషించడమే కాకుండా తమ ఇండ్లపైకి వచ్చి దాడి చేసినట్లు అరోపించారు. వారి నుండి తమకు ప్రాణహాని ఉందని, బాధ్యులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సిట్టింగ్ ఎంపీ సెల్వ రాజుకు సంతాపం: సీపీఐ



రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో మంగళవారం సీపీఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా గోద శ్రీరాములు హాజరై ప్రసంగిస్తూ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు తమిళనాడు పార్లమెంట్ సభ్యులు సెల్వ రాజు గుండెపోటుతో మరణించారన్నారు. సెల్వ రాజు సాగునీరు కోసం కావేరి నది జలాలు మళ్లించాలని, బీడు భూములను సస్యశ్యామలం చేయాలని నాగులు నెలలపాటు పాదయాత్ర కొనసాగించారన్నారు. అప్పటి ముక్యమంత్రి కరుణానిధి స్పందించి ఆ పోరాటాల అనుగుణంగా కావేరి నది జలాలు ఆ ప్రాంతానికి తీసుకువచ్చారని అన్నారు. ప్రభుత్వ మిగులు భూములను పేదలకు పంచుటకు పోరాటాలు కొనసాగించి అనేక విజయాలు సాధించారని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కరించ నిమగ్నం అయ్యే వారన్నారు. నాలుగు పర్యాయాలు పార్లమెంట్‌లో పలు ప్రజా సమస్యలను లేవనెత్తడం కాకుండా దేశ సమగ్రత కోసం అనేక సూచనలు చేశారని అన్నారు. నాటి నుండి నేటి వరకు కూడా సాధారణ జీవితాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. ఒక మంచి నాయకున్ని కోల్పోవడం వలన తమిళనాడు రాష్ట్ర పార్టీ సమితికి తీరనిలోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియపరుస్తున్నామన్నారు. నిబ్బరంతో ఆ రాష్ట్ర పార్టీ, కుటుంబ సభ్యులు.. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, చెడుదీపు రామస్వామి, మూల రామచంద్రం, జల్ల వెంకటయ్య, మూల రాములు, ఒగ్గు కరుణాకర్, గుర్రం రాములు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:



ఈ నెల 27న జరగబోయే నల్లగొండ ఖమ్మం వరంగల్ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో మంగళవారము నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మట్లాడారు. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్న ఆశీర్వదించాలన్నారు. ఆయనకు మద్దతు ఇవ్వటానికి ఇక్కడికి వచ్చిన డి.టిఎఫ్. పిఆర్‌టియు, టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో గత




నియంతృత్వ పాలనను గద్దెదించేంతవరకు ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేశారు. కేసులకు కూడా భయపడకుండా ప్రజల పక్షాన నిలబడి పోరాటం సాగించిన తీన్మార్ మల్లన్నను గెలిపించాలన్నారు. చట్టసభల్లో ఆయన వాయిస్ వినాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. అభ్యర్థి తీన్మార్ మల్లన్న మట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు సమసనయలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. గతంలో పోటీ చేసి ఓటడిపోయినప్పటికీ ప్రజల పక్షాన పోరాడుతున్నట్లు మల్లన్న పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనపై ఎన్ని కేసులు పెట్టినా వెనకాడ లేదన్నారు. తనకు ఓటు వేసి గెలిపిస్తే ఓటును వృధా చేయనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పూల రవీందర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్

చింతలపాలెం మే 14 ప్రభాతవార్త

పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండలపరిధిలోని వెల్లటూరు గ్రామశివారులోగల కారింగుల వెంకటేశ్వర్లు కలు అడ్డా దగ్గర మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 5గురు వ్యక్తులు కల్లు స్థావరం వద్ద పేకాట అడుతున్నారనే సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో అక్కడకు చేరుకొని పేకాట అడుతున్న వారిని పట్టుకొని వారి నుండి రెండు బైక్‌లు, 3 సెల్ ఫోన్లు, రూ.1500 ల నగదు, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరీలో ఒకరు పరారైనట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## మిర్యాలగూడ వార్త

# మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, మే 14 ప్రభాతవార్త



మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ మాజీ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి-అనంతలక్ష్మి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవాన్ని పట్టణంలోని వైదేహిటౌన్షిప్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు-జయ దంపతులు విజయసింహారెడ్డి-అనంతలక్ష్మి దంపతులను శాలువాతోసత్కరించి, కేక్‌కట్ చేసి, మిఠాయి తినిపించి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు విజయసింహారెడ్డి దంపతులను భారీ గజమాలతో సత్కరించికేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిట్టిబాబునాయక్, చౌగాని బిక్షంగౌడ్, గంగుల బిక్షంయాదవ్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితుడు మృతి, స్పందించి సాయం చేసిన ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు

రాజాపేట (ప్రభాతవార్త)



రాజాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న 1995-96 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు తమ ఉదారతను, ఐక్యతను మంగళవారం మరోసారి చాటి చెప్పారు. ఇటీవల కాలంలో రేణిగుంట గ్రామంలో పూర్వ విద్యార్థి తంబునురి లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించాడు. వారి కుటుంబానికి 1995-96 ఎస్ఎస్సి బ్యాచ్ తరపున మిత్రులు అందరూ కలిసి తన కూతురు పేరు మీద రూ.45వేల ఫిక్స్ డిపాజిట్ చేశారు. అట్టి డిపాజిట్ పత్రాలను మృతుడు లక్ష్మణ్ కూతురుకు ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు అందజేసి మనోధైర్యాన్ని నింపారు. లక్ష్మణ్ కుటుంబానికి వీలైన సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటామని వారు చెప్పారు. 1995-96 ఎస్ఎస్సీ బ్యాచ్ విద్యార్థులు ఒక కుటుంబంలా కొనసాగుతూ శుభకార్యాలలో కలుస్తూ, ఆపద ఉన్న కుటుంబాలకు మనోధైర్యాన్ని అందిస్తూ వీలైనంత సహకారం సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ బ్యాచ్ విద్యార్థులను అన్ని పార్టీల నాయకులు, పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఇంటర్మీడియట్ ప్రవేశానికి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలి

## మోడల్ స్కూల్,కాలేజీ ప్రిన్సిపాల్ శివస్వరూపారాణి

మర్రిగూడ,14మే,ప్రభాతవార్త:

మర్రిగూడ ఆదర్శ(మోడల్) స్కూల్ ఇంటర్మీడియట్ కాలేజీ విద్యార్థుల ప్రవేశానికి ఈ నెల 31వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శివస్వరూపారాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో ఉన్న ఎంపిసి.బైపిసి, సిఇసి, ఎంఈసి ఒక్కొక్క గ్రూపుకు 40 సీట్ల వంతున మొత్తం 160 సీట్లు భర్తీ కోసం ప్రభుత్వ ఆదేశానుసారం ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో 74.02 శాతం పోలింగ్ నమోదు

**పోలింగ్ ప్రశాంతం, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**

**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** సోమవారం నల్లగొండ పార్లమెంట్ స్థానానికి నిర్వహించిన ఎన్నికలలో 74.02 శాతం పోలింగ్ నమోదయినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఎలాంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని ఆమె వెల్లడించారు. ఈ నెల 13న ఉదయం 7 గంటలకు ప్రారంభమైన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగిందని, కిన్ని చోట్ల ఓటింగ్ సమయానికి ముందే వచ్చి క్యూ లైన్లో ఉన్న ఓటర్లకు టోకెన్లు అందజేసి పోలింగ్ నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు



ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, ప్రజలు, ఓటర్లు, అధికారులు మీడియా ప్రతినిధులు అందరికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్నికల నిర్వహణ సంతృప్తికరం : కలెక్టర్ వెంకట్రావు




**ప్రభాతవార్త, సూర్యాపేట:** లోక్‌సభ ఎన్నికల నిర్వహణ సంతృప్తినిచ్చిందని ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, ప్రజలకు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అభినందనలు తెలిపారు. మార్చి 16 నుండి మే 13 వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ సహకారాలు మరువలేనివి అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించామన్నారు. ఎండలను సైతం లెక్కచేయకుండా ఓటు హక్కు వినియోగించుకున్నారని, గత లోక్‌సభ ఎన్నికల కంటే ప్రస్తుతము అధికంగా పోలింగ్ శాతం నమోదు అయిందన్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో 10,00,012 ఓటర్ల గాను 7,46,743 శాతం పోలింగ్ నమోదైనట్లు కలెక్టర్ వెంకట్రావు తెలిపారు.

# స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచిన పోలైన ఈవీఎంలు






**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలన్నింటిని అనుశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ సమక్షంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు హాజరుకాగా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి ఆధ్వర్యంలో ఈవీఎంలను భద్రపరచడం జరిగింది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతో పాటు, దుప్పలపల్లి గోదాం మొత్తం పూర్తిగా సిఆర్పిఎఫ్ భద్రత, పోలీస్ భద్రతలో ఉంచడం జరిగింది. సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా ఈవీఎంలు అన్ని దుప్పలపల్లి గోదాంకు చేరుకోగా వాటన్నిటినీ స్ట్రాంగ్ రూములలో ఉంచి ఎన్నికల పరిశీలకుల సమక్షంలో వాటికి సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్‌తో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఆర్డీవోలు, అడిషనల్ ఎస్పీ రాములు, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, డిఆర్‌డిఓ నాగిరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, డిఎస్పీ శివరామిరెడ్డి, జిల్లా అధికారులు, ఎలక్షన్ విభాగం సూపరింటిండెంట్ విజయ్, చంద్ర వదన తహశీల్దారులు తదితరుల తో పాటు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి శంకర్ నాయక్, బీఆర్ఎస్ నుండి పంకజ్ యాదవ్, బీజెపి నుండి నూకల నరసింహారెడ్డి, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గోలి సైదులు, చోలేటి ప్రభాకర్, సిరిశాల సీనయ్య స్వతంత్ర అభ్యర్థుల తరపున వారి ప్రతినిధులు యాదగిరి, నరసింహ ఉన్నారు.





## స్ట్రాంగ్ రూమ్‌లో ఈవీఎంలు భద్రం

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమంతుకే జెండగే**




**భువనగిరి ప్రభాతవార్త:** సోమవారం జరిగిన భువనగిరి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోల్ అయిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భువనగిరి పట్టణంలోని ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో భద్రపరచారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోకి వచ్చే ఆలేరు, భువనగిరి, తుంగతుర్తి, నకిరేకల్, ఇబ్రహీంపట్నం, జనగాం, మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో కేంద్ర ఎన్నికల కమిషన్ జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రమయుమ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో భద్రపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.



**నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గం**

| నెం | నియోజకవర్గం పేరు | మొత్తం ఓటర్లు | ఓట్లువేసిన పురుషులు | ఓట్లు వేసిన మహిళలు | ఓటు వేసిన ఇతరులు | మొత్తము ఓటు హక్కును వినియోగించుకున్నవారు | పోలింగ్ శాతం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | దేవరకొండ | 2,62,480 | 94,896 | 94,405 | 09 | 1,85,310 | 70.60 |
| 2 | నాగార్జున సాగర్ | 2,36,484 | 87,949 | 88,231 | 10 | 1,76,190 | 74.50 |
| 3 | మిర్యాలగూడ | 2,36,343 | 85,811 | 87,513 | 10 | 1,73,334 | 73.34 |
| 4 | హుజూర్‌నగర్ | 2,51,444 | 94,065 | 97,871 | 09 | 1,91,945 | 76.34 |
| 5 | కోదాడ | 2,45,187 | 90,604 | 93,801 | 10 | 1,84,415 | 75.21 |
| 6 | సూర్యాపేట | 2,44,116 | 88,069 | 90,301 | 08 | 1,78,378 | 73.07 |
| 7 | నల్లగొండ | 2,49,411 | 92,203 | 95,328 | 34 | 1,87,565 | 75.20 |
| మొత్తం ఓట్లు | | 17,25,465 | 6,33,597 | 6,43,450 | 90 | 12,77,137 | 74.02 |

**భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం**

| నెం | నియోజకవర్గం పేరు | మొత్తం ఓటర్లు | ఓట్లు వేసిన పురుషులు | ఓట్లు వేసిన మహిళలు | ఓటు వేసిన ఇతరులు | మొత్తము ఓటు హక్కును వినియోగించుకున్నవారు | పోలింగ్ శాతం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఇబ్రహీంపట్నం | 3,39,341 | 1,15,723 | 1,11,060 | 07 | 2,26,790 | 66.83 |
| 2 | మునుగోడు | 2,57,557 | 1,08,693 | 1,06,917 | 01 | 2,15,611 | 83.71 |
| 3 | భువనగిరి | 2,20,596 | 92.017 | 90,445 | 0 | 1,82,462 | 82.71 |
| 4 | నకిరేకల్ | 2,53,785 | 98,848 | 96,843 | 02 | 1,95,693 | 77.11 |
| 5 | తుంగతుర్తి | 2,59,265 | 97,288 | 94,713 | 04 | 1,92,005 | 74.06 |
| 6 | ఆలేరు | 2,35,270 | 99,073 | 95,726 | 18 | 1,94,817 | 82.81 |
| 7 | జనగాం | 2,42,771 | 90,994 | 90,299 | 09 | 1,81,302 | 74.68 |
| మొత్తం ఓట్లు | | 18,08,585 | 7,02,636 | 6,86,003 | 41 | 13,88,680 | 76.78 |

# ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ

*కోదాడ రూరల్,(ప్రభాతవార్త):*

మంగళవారం పుష్య నక్షత్రాన్ని పురస్కరించుకొని కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని తమ్మరలో గల డాక్టర్ సురేష్ జకోటియా హాస్పటల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ జకోటియా మాట్లాడుతూ.. 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ స్వర్ణప్రాసన మందు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ మందు పిల్లలకు ఇవ్వడం వల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి మానసిక వికాసము సమగ్ర అభివృద్ధి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వంది మంది పిల్లలకు స్వర్ణప్రాసన మందును ఉచితంగా అందజేశారు. ప్రతి పుష్య నక్షత్రం రోజున ఈ స్వర్ణప్రాసన మందును పిల్లలకు అందించే విధంగా తల్లిదండ్రులు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంగవీటి భరత్ చంద్ర, లక్ష్మి ప్రసన్న, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అనంత చక్రవర్తి, ఒరుగంటి నిఖిల్ బెల్లె, భరత్, కందిబండ నిఖిల్, నాగరాజు, కట్ట భరత్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి 21వ వార్షికోత్సవం

*హాలియా, (ప్రభాతవార్త, మే 14:*



అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 21వ వార్షికోత్సవ కళ్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులతో పోటెత్తిన దేవాలయంలో పూజా కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలు నుండి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.మన సంప్రదాయాలకు, ఆచారాలకు కట్టుబడి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలని అభగవంతుని ప్రార్థించారు. కార్యక్రమంలో చిట్టిపోలు వెంకన్న, అలుగుల బ్రహ్మానందరెడ్డి, వంగ వెంకటేశ్వర్లు, పాతనబోయిన సురేష్, పిల్లి శ్రీను కృష్ణమాచారి, మేకల పరమేష్, లింగయ్య, వంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మరకత మహాలక్ష్మి దేవి ఆలయంలో వార్షికోత్సవం

*కోదాడ రూరల్,(ప్రభాతవార్త):*

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో కొలువై ఉన్న మరకత మహాలక్ష్మి దేవి అమ్మవారి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం ఆలయ కమిటీ సభ్యులు కనుల పండువగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చివరి రోజు మంగళవారం అమ్మవారిని తీరొక్క పూలతో అలంకరించి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన, చూర్ణోత్సవం, వసంతోత్సవం, అభిషేకం, చక్రస్నానం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు ప్రధాన వశిష్టులు పారశరాం రామకృష్ణ చార్యులు పర్యవేక్షణలో భారీగా తరలివచ్చిన భక్తుల నడుమ వైభవంగా నిర్వహించారు. దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలే బోయిన వెంకయ్య, యాద ఉపేందర్ రావు, గుండపునేని ప్రభాకర్, బుడిగం నాని, కొండల్ రావు, వీరస్వామి, తేరళ వీరస్వామి, యాద మోహన్ రావు, గుండెబోయిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# అంధుడికి ఆర్థిక సహాయం

*హాలియా, (ప్రభాతవార్త, మే 14:*



అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో కట్ల సాయి అనే అనాధ వ్యక్తికి కంటి చూపు, కాళ్ల పక్షపాతం రావడంతో అది తెలుసుకున్న దాతృత ఫౌండేషన్ సభ్యులు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ మునుముందు అనేక మంచి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నల్లగొండ ప్రెసిడెంట్ కాంసాని వెంకట్‌రెడ్డి, చలమల వెంకట్‌రెడ్డి, పాతనబోయిన సురేష్, అలుగుల కృష్ణరెడ్డి, మారుపాక మల్లీఖార్జున్‌గౌడ్, అయితగోని సతీష్, అనుముల ప్రశాంత్, సుబ్బు, సైదులు, అనిల్, రాకేష్, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ అమానుషం

*నడిగూడెం, మే14, (ప్రభాతవార్త :*

నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు తమకు రావాల్సిన ఐదు రోజుల భత్యం ఏకరీతిగా ఇవ్వాలని డిమాండ్ చేయగా ... విధుల్లో ఉన్న ఉపాధ్యాయులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం అమానుషమని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్తయ్య, ప్రధాన కార్యదర్శి సీ.హెచ్.భిక్షం అన్నారు. లాఠీచార్జీని ఖండించారు. న్యాయంగా తమకు రావాల్సిన వేతన భత్యాలను ఇవ్వాలని అడిగిన వారిపై పోలీసులను ప్రయోగించడం అత్యంత దారుణమని అన్నారు. ఎన్నికల శిక్షణలో విధుల నిర్వహణలో ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేశారని అన్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# పిడుగుపాటుకు గేదె మృతి

*అనంతగిరి (ప్రభాతవార్త):*



మండలంలో మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి మండల పరిధిలోని త్రిపురవరం గ్రామానికి చెందిన రైతు మాదాసు నాగుల్ పాడి గేదె వ్యవసాయ భూములు గడ్డి మేస్తుండగా పిడుగు పడి మృతి చెందింది. గేదె మృతితో రూ.లక్ష నష్టం వాటిల్లిందని బాధిత రైతు తెలిపాడు. రైతు నాగుల్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకార్చనలు

*నార్కట్‌పల్లి, మే 14 (ప్రభాతవార్త*



మండలంలోని మాండ్ర గ్రామ శివారులో స్వర్ణగిరి యందు వెలసిన శ్రీ పట్టాభిరామచంద్రస్వామి దేవస్థానం లో కొలువైఉన్న క్షేత్రపాలక శ్రీ ఆంజనేయస్వామికి మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకార్చనలు నిర్వహించారు.రామునిఎదురుగా నిలిచిన ఆంజనేయస్వామి విగ్రహానికి పంచామృతాభిషేకములు, సింధూర అభిషేకములు నిర్వహించిన అనంతరం ఆంజనేయ స్వామి కి శతనామావళి పూజ, ఆకు పూజలను అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు, మణికంఠాచార్యులు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాలలో దేవాలయ వ్యవస్థాపకులు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతులు, భక్తులు చొల్లేటి రామకృష్ణచార్యులు మమత, గుంటోజు రవిచారి, అచ్యుతచారి, యాట వెంకన్న, ప్రజ్ఞాపురం సత్యం తదితర భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్ మంచి ఫలితాలను సాధిస్తుంది

– మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**నార్కట్‌పల్లి, మే 14 ప్రభాతవార్త** సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు అనుకూలంగా మంచి ఫలితాలు వస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేసినా, తప్పుడు కేసులు పెట్టినా భయపడకుండా ప్రతిపక్ష పార్టీ దుర్మార్గపు చర్యలను తిప్పి కొట్టే విధంగా ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవ్వరికీ భయపడకుండా పార్టీ కోసం కష్టపడి ఎంపి అభ్యర్థి క్యామా మల్లేష్ గెలుపుకు ప్రతి ఒక్క ఓటరును ప్రోత్సహించిన నాయకులు కార్యకర్తల కష్టం ఫలితం జూన్ 4 విడుదలౌతుందని మంచి ఫలితాలు వస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీ గెలుపుకు కృషి చేసిన ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలకు, ప్రజా ప్రతినిధులుకు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# బిసి సంక్షేమసంఘం మండల అధ్యక్షులుగా పెండోట నగేష్



**కట్టంగూర్, మే 14.ప్రభాతవార్త** బిసి సంక్షేమ సంఘం మండలశాఖ నూతన అధ్యక్షులుగా పెండోట నగేష్‌ను నియమిస్తూ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ ఉత్తర్వులు జారీ చేసి నియామకపత్రాన్ని అంద జేశారు. ఈమేరకు మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్ మాట్లాడుతూ బిసిలంతా ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు. బిసి సంఘం బలోపేతానికి నగేష్ కృషి చేస్తాడని ఈసందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెండోట నగేష్ మాట్లాడుతూ బిసిలను సంఘటిత పర్చి మండలంలో బిసి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేస్తానని వెల్లడించారు.ఈసందర్భంగా తన నియామకానికి కృషిచేసిన బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సైదులుగౌడ్‌కు, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు పోగుల చిన్ననర్సింహగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంఘం నియోజకవర్గ కార్యదర్శి భూపతి గణేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

*హాలియా, (ప్రభాతవార్త, మే 14:*



అనుముల మండలం హజారీగూడెం గ్రామానికి చెందిన ఎక్స్రైజ్ సీఐ శీలం మల్లయ్య మేనత్త శీలం సైదమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో మంగళవారం సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆమె పార్థివ దేహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ కుంటిగొర్ల పాపయ్య, వహాబ్, కట్టెబోయిన రామలింగయ్య, కేశబోయిన శంకర్, మన్యం కృష్ణమూర్తి, ఎర్రబోయిన వెంకటేశ్వర్లు, శీలం లింగయ్య, నడ్డి రవి, కుంటిగొర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్‌గా ఎంపికైన నేహా



**నేరేడుచర్లటౌన్ మే 14 ప్రభాతవార్త**

ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రభుత్వ రంగ స్థంస్థలో నేరేడుచర్లకు చెందిన వనపర్తి నేహా అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ ఉద్యోగం సాధించి పలువురి ప్రశంసలు పొందింది. ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన ఈ ఉద్యోగ నియామకాలలో 3.80లక్షల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా వీరిలో 480 మంది ఉత్తీర్ణత సాధించారు. నేరేడుచర్ల పట్టణానికి చెందిన వనపర్తి శ్రీనివాస్ సుజాత దంపతుల పుత్రిక నేహా పాఠశాల విద్యాభ్యాసం స్థానిక ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అభ్యసించగా 10వ తరగతి 2015-16లో చిల్లేపల్లి సిటీ సెంట్రల్ పాఠశాలలో చదివి 9.8 జిపిఏ సాధించింది. మాదాపూర్ నారాయణకళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపిసి విద్యనభ్యసించి 467/470 మార్కులతో మొదటి సంవత్సరం స్టేట్ ఫస్ట్ ర్యాంక్, ద్వితీయ సంవత్సరం 990/1000 మార్కులతో స్టేట్ 3వ ర్యాంక్ సాధించింది. 2017లో వరంగల్ ఎన్ఐటిలో సీటు సాధించి 2018-22లో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. విద్యాభ్యాసం అనంతరం బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేసి ఏ.టి.సి పరీక్ష రాసి ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. వీరి స్వగ్రామం గరిడేపల్లి మండలం పొనుగోడు కాగా నేరేడుచర్లలో స్థిరపడ్డారు. తల్లి సుజాత గృహిణిగా, తండ్రి శ్రీనివాస్ ఫర్టిలైజర్ కంపెనీలో మేనేజర్‌గా, నేహా సోదరుడు వంశీ కెనడాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు.తల్లిదండ్రులు, సోదరుడు వంశీ అందించిన ప్రోత్సాహంతో ఈ విజయం సాధించినట్లు నేహా పేర్కొన్నారు. నేహా సాధించిన విజయం పట్ల ప్రగతి పాఠశాల, నారాయణ కళాశాల యాజమాన్యంతోపాటు తల్లిదండ్రులు, బంధుమిత్రులు అభినందించారు.

## సిపిఎం నాయకునిపై దాడి పట్ల ఖండన

**నేరేడుచర్లటౌన్ మే 14 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం సిపిఎం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ జీడిమెట్ల రవిపై జరిగిన దాడి పట్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను, పెంచికల్‌దిన్నకాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి వీరమాచినేని కృష్ణయ్యలు ఖండించారు. మంగళవారం పెంచికల్‌దిన్న సిపిఎం కార్యాలయం అరిబండి ఓంకార్ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సిపిఎం నాయకుడు రవి ఇంట్లో ఉండగా ఆయనపై అదే గ్రామానికి చెందిన ఎల్లబోయిన భాను, సిద్దపంగ నరేష్, బోయిళ్ల రవిలు మోటార్ సైకిల్‌పై వచ్చి రవిని దుర్భాషలాడుతూ క్రరతో అతనిపై భౌతిక దాడులకు పాల్పడినట్లు, రవి మెడపై గట్టిగా దాడి చేయడంతో అతనికి గాయాలైనట్లు తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం, కాంగ్రెస్ పార్టీల మండల నాయకులు అల్వాల శ్రీధర్, మర్రి నాగేశ్వరరావు, పెరుగు నాగరాజు, భార్గవ, సైదులు, పెండెం హరిబాబు, చిలకరాజు లక్ష్మీనర్సు, కట్ట సుధాకర్, కోడిరెక్క పవన్ తదితరులు పాల్గొన్నారు.






## పిడమర్తి రవి జన్మదిన వేడుకలు

**హుజూర్‌నగర్‌టౌన్ మే 14 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో తొలి ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా పనిచేసిన తెలంగాణ ఉద్యమకారుడు పిడమర్తి రవి జన్మదిన వేడుకలను హుజూర్‌నగర్‌లో పలువురు ఎస్సీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్య క్రమంలో మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా పోరాడి ఎన్నో లాఠీ దెబ్బలు, పోలీస్ కేసులను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర సాధనలో పిడమర్తి రవి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, నాయకులు మీసాల కిరణ్‌కుమార్, మీసాల శరత్‌కుమార్, ఐఎన్‌టియుసి మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి, పిడమర్తి ఇంద్రబాబు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రెడపంగు రాము, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కస్తాల సైదులు, కస్తాల శరత్, పెద్ద సైదులు, కందుకూరి రాము, సోమపంగు వీరబాబు, మీసాల నర్సింహారావు, లెజెండ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్‌లో గ్రామీణ ఓటర్లదే అధిక్యం

**నేరేడుచర్లటౌన్ మే 14 ప్రభాతవార్త**



పార్లమెంట్ ఎన్నికలలో నేరేడుచర్ల పట్టణం, మండలంలో, గ్రామీణ ప్రాంతాలలో అధిక శాతం పోలింగ్ జర్గా ఓటింగ్‌లో అధిక్యత సాధించారు. మండలం, పట్టణంలో 43 కేంద్రాలలో 35,818 ఓటర్లకు గాను 25,162 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోగా 70.25 శాతం పోలింగ్ జరిగింది. మండలంలోని గ్రామాలలో పోలింగ్ బూత్‌లలో 70 నుండి 80 శాతానికి పైగా పోలింగ్ జర్గా నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని బూత్‌లలో 50 నుండి 60 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. అత్యధికంగా మండలంలోని మేడారం గ్రామంలో 20వ పోలింగ్ బూత్‌లో 83.98 శాతం పోలింగ్ జర్గా అత్యల్పంగా మున్సిపాల్టీపరిధిలోని 29వ పోలింగ్ బూత్‌లో 50.88 శాతం పోలింగ్ జరిగింది. గ్రామాలలోని పోలింగ్ బూత్‌ల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులుతీరి కనిపించగా మున్సిపాల్టీ పరిధిలోని బూత్‌లు ఓటర్లు లేక వెలవెలబోతూ కనిపించాయి. గ్రామీణ ఓటర్లు చైతన్యవంతులై అత్యధికంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

# క్షేత్రపాలకునికి పంచామృత అభిషేకాలు

**హుజూర్‌నగర్‌రూరల్ మే 14 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీవేణుగోపాలస్వామి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వారికి పంచామృత అభిషేకాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో దున్నపోతు మృతి

**నాగారం, మే 14, ప్రభాతవార్త:**



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి కొత్తపల్లి శివారులో విద్యుత్ షాక్‌తో దున్నపోతు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం ఫణిగిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు లింగాల అంజయ్యకు చెందిన దున్నపోతు శనివారం వచ్చిన అకాల వర్షానికి విద్యుత్ తీగలు తెగిపడి పడిశాల ధనంజయ పొలంలో పడగా నీళ్లు తాగడానికి వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిందని రైతు తెలిపారు. దీని విలువ సుమారు 30 వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి మే 14 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల మోటార్ల కాపర్ వైరు చోరీ

**మఠంపల్లి మే 14 ప్రభాతవార్త**



గ్రామస్తులందరు ఓట్ల హడావుడిలో ఉండగా దొంగలు ఇదే అదనుగా చూసుకొని తమ పని తాము చేసుకొనిపోయారు. మండలంలోని యాతవాకిళ్ల చెరువు చీకురేనికుంట వాగు మీద ఉన్న పులువురి రైతుల మోటర్లలోని కాపర్ వైర్‌ను సోమవారం రాత్రి దొంగలు చోరీ చేశారు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. గ్రామానికి చెందిన పాల్వాయి సైదయ్యకు చెందిన 2 మోటార్లు, బానోతు పంతులుకు చెందిన 1 మోటార్, యల్లావుల శివశంకర్, మల్లేబోయిన వీరబాబు, పులి కోటయ్య, సాముల నాగిరెడ్డి, బానోతు సాములకు చెందిన 9 మోటార్లలోని కాపర్ వైర్‌ను గుర్తు తెలియని దొంగలు చోరీ చేశారు. రైతులు పొలాలకు నీళ్ల పెట్టుకునేం దుకు ఏర్పాటు చేసుకున్న మోటార్ల లోని కాపర్ వైర్ చోరీకి గురి కావడం జరిగింది. ఒక్కొక్క మోటార్ సుమారు రూ.30వేలు ఉంటుందని, మోటార్లు ఎందుకు పనికి రాకుండా పోయాయన్నారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

**మేళ్లచెరువు మే 14 ప్రభాతవార్త**

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా సింధూరంతో అలంకరణ, వివిధ రకాల పుష్పాలతో అలంకరణ, హనుమా చాలీసా పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చన లు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు

*తుంగతుర్తి, మే 14 ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కోసం పనిచేసిన నాయకులకు, కార్యకర్తలందరికి స్వచ్ఛందంగా ఎటువంటి స్వార్థం లేకుండా కష్టపడి ప్రచారం చేసి ఓట్లు వేపిచ్చిన ప్రతీ కాంగ్రెస్ పార్టీ సైనికులకి ధన్యవాదములు. బూత్ స్థాయిలో కార్యకర్తలు లేనిది పార్టీ లేదు మీరు చేసినటు వంటి కష్టానికి, పోస్టర్లు అంటించడం నుంచి మొదలు పెడితే పోలింగ్ బూత్‌లో వృద్ధులను తీసుకవచ్చి ఓటు వేపిచ్చిన పార్టీ గెలవడానికి కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పిడుగుపడి యువకుడు మృతి

### ఇరువురికి గాయాలు

*త్రిపురారం,14మే,ప్రభాతవార్త:*



పిడుగుపడి యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారంమండలంలో చోటు చేసుకుంది.వివరాల్లోకెళ్తే..మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో మర్రి ఋషి, చాగంటి సిధ్ధు ,దైవం ప్రదీప్,తదితరులు ఊరి చివర క్రికెట్ ఆడుతుండగా, ఆకస్మికంగా ఉరుములు,మెరుపులతో కూడిన వర్షంతో వారి సమీపంలోనే పిడుగు పడింది. ఈ ఘటనలో మర్రి ఋషి (20) అక్కడికక్కడే మృతి చెందారు. చాగంటి సిధ్ధు.దైవం ప్రదీప్‌లకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. మృతుడు నల్లగొండ జిల్లా వెలగపల్లికి చెందిన వ్యక్తి. బిటెక్ చదువుతున్న మృతుడు వేసవి సెలవుల్లో తమ బంధువుల ఇంటికి వచ్చి స్నేహితులతో కలిసి కిక్రెట్ ఆడుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

*పెన్‌పహాడ్,14మే,ప్రభాతవార్త:*



పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందారని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల్లో 5 గ్యారెంటీలు అమలు చేసి ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆగష్టు 15 నాటికి రైతులకు 2లక్షల రుణమాఫీ ఒకే దఫాలో చేస్తుందని ,రైతన్నలకు పెద్ద పీట వేసేదిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ఆయన అన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓటర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తమ ఓటు వేశారని ,వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వెన్నంటి అండగా ఉంటుందని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*నూతనకల్,14మే,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల అబ్బసాయిలు ఇటీవల మృతి చెందగా, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల రవి యాదవ్, కేతం మహేందర్‌లు మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి , వారికి క్వింటా బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్య, జలగం యోగానందం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పసుల వెంకన్న యాదవ్,లింగాల సత్తయ్య,అనంతుల నాగలింగం, పసుల సుధాకర్ యాదవ్,కొలిచెల్మ లింగయ్య, రాములు, కేతం రాములు, నారగాని యాకస్వామి,లింగాల గోపి , కొడిదల శ్రీనివాస్, అనంతుల నాగయ్య, సతీష్, పరశురాములు, సుధాకర్, అనంతుల రవి, శ్రీను,సత్తయ్య,సతీష్, వెంకన్న,లింగాల సతీష్ సోమయ్య,పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం

### డాక్టర్ కీసర అశ్రిత

*నూతనకల్,14మే,ప్రభాతవార్త:*



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివద్ధికి దాతల సహకారం అభినందనీయమని మండల వైద్యాధికారి డాక్టర్ కీసర అశ్రిత అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వృద్ధ రోగులకు సహాయార్థం ఉపయోగపడే వీల్ చైర్‌ను నీలకంఠ ఫిల్లింగ్ స్టేషన్ (బిపిసిఎల్ బంక్) యాజమాన్యంవారు ఆరోగ్య కేంద్రానికి బహుకరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దాతలు భీమిడి యుద్దంరెడ్డి ,అశోక్‌రెడ్డి ,నారాయణరెడ్డి, సుదాకర్‌రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, సుభాష్‌రెడ్డి,సందీప్‌రెడ్డి, నాగార్జున కాలేజివారి సహకారంతో ఇదివరకు బెంచీలను కూడా అందజేసిన్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివద్ధికి సహకరించిన వారికి వైద్యాధికారి,వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### ఆకాల వర్షాలతో నష్టపోతున్న రైతులు

### తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్

*ములుగు, మే 14, ప్రభాతవార్త :*



ఇటీవల కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వరి ధాన్యానికి మద్ధతు ధర ప్రకటించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ అన్నారు. ములుగు జిల్లాలోని పలు మండలాలలో తడిసిన వరి ధాన్యంను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సర్వాపూర్ గ్రామంలో కల్లాల వద్ద ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా కురిసిన వర్షాలకు ములుగు జిల్లాలో వరి ధాన్యం తడవడంతో పాటు, పంట నష్ట పోయి రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. తడిసి రంగు మారిని వరి ధాన్యంను ప్రభుత్వం మద్ధతు ధరకే కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. ఆరుగాలం రైతులు శ్రమించి పండించిన పంటకు సరైన ధర లభించక పెట్టుబడుతు రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని, అందుకే కాంగ్రేస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ డా. చల్లగురుగుల భాస్కర్, సర్వాపూర్ మాజీ ఉపసర్పంచ్ రాజ నరసింహులు, గౌడ సంఘం ములుగు మండల అధ్యక్షులు గుండెబోయిన సంతోష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ టిఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు ఎల్. అశోక్ రవి, దన్నూరి నారాయణ స్వామి, దల్లూరి ఆనందం తదతరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*నూతనకల్,14మే,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల అబ్బసాయిలు ఇటీవల మృతి చెందగా, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల రవి యాదవ్, కేతం మహేందర్‌లు మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి , వారికి క్వింటా బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్య, జలగం యోగానందం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పసుల వెంకన్న యాదవ్,లింగాల సత్తయ్య,అనంతుల నాగలింగం, పసుల సుధాకర్ యాదవ్,కొలిచెల్మ లింగయ్య, లింగాల రాములు, కేతం రాములు, నారగాని యాకస్వామి,లింగాల గోపి , కొడిదల శ్రీనివాస్, అనంతుల నాగయ్య, సతీష్,మొండికత్తి పరశురాములు, సూరారపు సుధాకర్, అనంతుల రవి, శ్రీను,సత్తయ్య,సతీష్, గుండగాని వెంకన్న,లింగాల సతీష్ సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిని పరామర్శించిన మంత్రి

### ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*హుజూర్‌నగర్‌రూరల్ మే 14 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండల పరిధి లోని బూరుగడ్డ గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ కుమార్‌దేశ్‌ముఖ్ తల్లి ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దేశ్‌ముఖ్‌ను పరామర్శించి ఆయన తల్లి మృతి పట్ల సంతాపం తెలి పారు.

## నాతి సోమయ్యకు రూ.2లక్షల ప్రధాన మంత్రి ఇన్సూరెన్స్ చెక్ అందజేత

### -పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు

*తుంగతుర్తి, మే 14 ప్రభాతవార్త:*



నాగారం మండలం పస్తాల గ్రామానికి చెందిన నాతి యాదయ్య ఇటీవల మరణించడంతో నామినీ అయినటు వంటి నాతి సోమయ్యకు ప్రధాన మంత్రి బీమా ఇనూ ్సరెన్స్ అమౌంట్ రూ. 2లక్షలను సహకార బ్యాంకు బ్రాంచ్ తుంగతుర్తి నందు సహకార సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు అందజేశారు. ప్రతీ రైతు బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రవణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, సొసైటీ సెక్రటరీ వెంకటేశ్వర్లు, యాదగిరి, గణేష్ పాల్గొన్నారు.